# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 334 పేజీలు - 6 గురువారం 24 అక్టోబర్ 2024


## ఏపీపీఎస్సీ చైర్మన్‌గా అనురాధ



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అనురాధ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం ఏపీ చీఫ్‌సెక్రటరీ నీరభ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ అనురాధ ఏపీలో ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా పనిచేసిన మొదటి మహిళా ఐపీఎస్ అధికారిగా గుర్తింపు పొందారు. డీజీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కూడా పనిచేశారు. ఆమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాలోఎస్పీగా, ఐజీగా పనిచేశారు. 1987 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ అనురాధ భర్త నిమ్మగడ్డ సురేంద్రబాబు కూడా ఐపీఎస్ అధికారే. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పదవీ కాలం మరో ఏడాది ఉన్నా కూడా ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్‌సవాంగ్ తన పదవికి రాజీనామా చేశారు.





# వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులే

- వారికి సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చా
- రాజకీయాల కోసం ఇక్కడి రాలేదు
- వయనాడ్ ర్యాలీలో ప్రియాంక వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో నామినేషన దాఖలు
- తనలాగే చెల్లిని ఆదరించాలని రాహుల్ పిలుపు
- కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే, రేవంత్, భట్టి

**తొలి అక్షరం/తిరువనంతపురం,అక్టోబర్ 23:** వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులతో సమానమని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. వయనాడ్ ఉప ఎన్నిక నేథ్యంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రియాంక గాంధీ, అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తన కొత్త ప్రయాణాన్ని వయనాడ్‌లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వయనాడ్ వచ్చినట్లు తెలిపారు. రాజకీయానికంటే ఈ దేశం ముఖ్యమన్నారు. సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగారని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, వారి సమస్యలను తెలుసు కునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటించినట్లు చెప్పారు. వయనాడ్ ప్రజలకు అండగా ఉండేందకు తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలతో కలిసి పోరాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి వయనాడ్‌కు వచ్చినట్లు తెలిపారు. వయనాడ్ ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. రాహుల్ మాట్లాడుతూ..తనకులాగే వయనాడ్ నుంచి తన సోదరి ప్రియాంకగాంధీని

వివరాలు 2లో

# ప్రజాభిప్రాయమని చెప్పి అడ్డుకుంటారా

- బిఆర్ఎస్ నేతల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్
- కాంగ్రెస్ నియంతృత్వంగా వ్యవహరిస్తోందని విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** రామన్నపేటలో దొంగచాటుగా నిర్మించ తలపెట్టిన అదానీ-అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై నిర్వహిస్తున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు బీఆర్ఎస్ నేతలు వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డుకోవడం, హౌజ్ అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని పార్టీ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డిని హౌస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్యలు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం నియంతృత్వం కాక మరేంటని ప్రశ్నించారు. వీరితోపాటు ప్రజాసంఘాల ప్రతినిధులు, పర్యావరణవేత్తలను ముందస్తు అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం రేవంత్ సర్కారు అణచివేత విధానాలకు నిదర్శనమని చెప్పారు. ఇంతటి నిర్బంధ పరిస్థితులను సృష్టించి నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు విలువ ఉండదన్నారు. ఇది ముమ్మాటికీ అదానీ ఆదేశాలతో

వివరాలు 2లో

# నీ తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్లం కాదు

- నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా
- నువ్వెంత సుద్దపూసో ..ప్రజలకు తెలుసు
- కెటిఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయ పడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే.

వివరాలు 2లో





## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

- ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నిరసన
- ప్రజల ఆందోళనతో రామన్నపేటలో ఉద్రిక్తత
- బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

# దూసుకొస్తున్న దావా తుఫాన్

- పలు రైళ్లు దారి మళ్లింపు



**తొలి అక్షరం/భువనేశ్వర్,అక్టోబర్ 23 :** 'దానా' తుపాను ప్రభావం నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేసింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు పేర్కొంది. 23, 24, 25, 26, 27, 29 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తుపాను నేపథ్యంలో తెలుగు రాష్టాల్లోని ముఖ్య కేంద్రాల్లో రైళ్ల రాకపోకల సమాచారం కోసం 17 నగరాలు

వివరాలు 2లో

# బిసి సమస్యల కోసం పార్లమెంట్ ముట్టడి

- 26న ముట్టడి కార్యక్రమం చేపడతామన్న కృష్ణయ్య




## మూసీ సుందరీకరణ కాదు..

# మురికిని నివారించండి

- పేదల ఇళ్లను కూల్చడం సరికాదు: ఈటెల




## ఇడి విచారణకు హాజరైన ఐఎఎస్ అధికారి

# అమోయ్ కుమార్




## ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అరెస్టులా

- మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

## ప్రజాభిప్రాయమని చెప్పి అడ్డుకుంటారా

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ సాగిస్తున్న అరాచక పర్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్బంధించిన బీఆర్ఎస్ నాయకులతోపాటు ప్రజాసంఘాల నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే ఎలాంటి నిర్బంధాలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలన్నారు. అప్పుడే గుండెపగిలిన రైతుల ఆవేదన, చుట్టుపక్కల ప్రజల ఆక్రందన ఏ స్థాయిలో ఉందో తెలుస్తుందని చెప్పారు. నియంతృత్వ విధానాలతో ప్రజాభిప్రాయ సేకరణను మమ అనిపించి అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ముందుకెళ్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే మరణశాసనం రాస్తారని తెలిపారు.

## దూసుకొస్తున్న దావా తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

పట్టణాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 200 రైళ్ల సర్వీసులను రద్దు, దారిమళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఈ తుపానుతో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే 23వ తేదీ నుంచి 25 వరకు జరగాల్సిన పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. ఈ నెల 27న జరగాల్సిన ఒడిశా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను సైతం వాయిదా వేశారు. కొత్త తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, ఈ నెల 24, 25 తేదీల్లో నందన్‌కానన్ జూ, బొటానికల్ గా÷-డ్గ÷న్‌లకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. అలాగే, నేటి నుంచి ఈనెల 25 వరకు సిమిలిపాల్ టైగర్ రిజర్వు, భిటార్కనిక జాతీయ పార్కులను మూసివేస్తున్నట్లు తెలిపారు. తుపాను సమయంలో మూగ జీవాలకు ఆశ్రయం కల్పించాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతువులు ఏవైనా గాయపడినట్లు గుర్తిస్తే.. 1962 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## నాలుగేళ్ల చిన్నారపై అత్యాచార యత్నం

### - నిందితుడిపై ఫోక్సో చట్టం నమోదు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23 :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌరంపేటలో ఈనెల 12న నాలుగేళ్ల చిన్నారిపై యోగి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబం మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోక్సో చట్టం కింద ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, వైద్య నివేదికలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఈ కేసుపై దర్యాప్తు జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ డీసీపీ కోటిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లి తండ్రులు తమ పిల్లల్ని నిత్యం కనిపెట్టుకొని ఉండాలని వారు సూచించారు.

## ఇడి విచారణకు హాజరైన ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** సీనియర్ ఐఏ ఎస్ అధికారి అమోయ్ కుమార్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యారు. మీడియా కంటపడకుండా ఉదయం ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల బదిలీపై ఈడీ విచారణ చేపట్టింది. ఇక్కడ రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాలను అక్రమంగా బదిలీ చేశారని ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ పనిచేశారు. ఈ మొత్తం వ్యవహారంలో ఆయన పాత్రపై నిజానిజాలను తేల్చేందుకు విచారణకు హాజరుకావాలని ఈడీ ఇటీవల నోటీసులు ఇచ్చింది.

## గాంధీలో నీటికి కొరత లేదు

### - వార్తలను కొట్టి పారేసిన సూపరింటెండెంట్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నీటి కొరత ఉందని జరుగుతున్న ప్రచారం లో వాస్తవం లేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమారి స్పష్టం చేశారు. నీటి సమస్యతో సర్జరీలు జరగక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వస్తున్న వార్తలను ఆమె కొట్టిపారేశారు. ఆసుపత్రుల్లో రోగులకు సకాలంలో మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్ల క్రితం అమర్చిన మోటార్లు సరిగా పనిచేయకపోవడంతో వాటిని స్థానంలో ఆరు కొత్త మోటార్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కొత్త మోటర్లు ఏర్పాటుచేసే క్రమంలో పాతవాటిని కాసేపు నిలిపివేయడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు చెప్పారు. పాత మోటర్ల పనితీరు సరిగా లేనందున సమస్య తలెత్తిందని, వాటి స్థానంలో కొత్త మోటార్లను అమర్చి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీ ఆసుపత్రికి వైద్య కోసం వచ్చే రోగులు అపోహలను నమ్మవద్దని సూచించారు.

# వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులే

(మొదటి పేజీ తరువాయి)

ఆశీర్వదించాలన్నారు. వయనాడ్ నుంచి అధికారికంగా ఒకరు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తే.. మరొకరు అనధికారికంగా వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తామన్నారు. ఇక్కడి ప్రజల కోసం తాను ఎప్పటికీ పోరాడుతూనే ఉంటానన్నారు. తన తల్లి ఇక్కడ ఉన్నారని, తండ్రి చనిపోయిన తర్వాత తన సోదరి ప్రియాంక గాంధీ అమ్మను చూసుకుంటున్నార్నారు. ప్రియాంక 17 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పో యిందని, అయినప్పటికీ తమ తల్లికి తోడుగా నిలిచిందని రాహుల్ తెలిపారు. ప్రియాంకగాంధీ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలే ప్రియాంక కుటుంబమన్నారు. ఆ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలకు తన సోదరిని అప్పగిస్తున్నానని, ప్రియాంక గాంధీని ఇక్కడి ప్రజలే రక్షించుకోవాలన్నారు. అనధికార ఎంపీగా తాను కూడా తరచూ వయనాడ్‌కు వస్తుంటానని రాహుల్ గాంధీ తెలిపారు. వయనాడ్ సభలో సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గేతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. వయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తుండగా.. లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) నుంచి సీపీఐకి చెందిన సత్యన్ మొకేరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ తన రాజకీయ అనుభవం ఆధారంగా ప్రియాంక గాంధీకి సవాలు విసిరారు. సింగపూర్, నెదర్లాండ్స్‌లో పనిచేసిన నవ్య కోజికోడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వయనాడ్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు ఇతర సీనియర్ నేతలు పాల్గొనగా.. ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ ప్రియాంక, రాహుల్ ముందుకుసాగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ర్యాలీలో రాహుల్, ప్రియాంక ఉత్సాహంగా కనిపించారు. మధ్యలో కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. అలాగే రాహుల్, ప్రియాంక తన ర్యాలీ దృశ్యాలను స్వయంగా ఫోన్‌లో చిత్రీకరించారు. ర్యాలీకి ముందు పార్టీ నాయకుల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ర్యాలీ తర్వాత పార్టీ కార్యకర్తలు, అభిమానుల ను ఉద్దేశించి ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వయనాడ్ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఇక్కడి నుంచి పోటీచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రచారం జరిగినా ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం మాత్రమే నిర్వహించారు. వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో ఆమె ఇక్కడి నుంచి పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయబరేలీ స్థానాల నుంచి పోటీచేయగా.. రెండు చోట్ల విజయం సాధించారు. దీంతో వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్13న ఇక్కడ పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రియాంక గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రియాంక గాంధీ ఎంపీగా గెలిస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక కలిసి పార్లమెంటులో అడుగుపెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది.

# నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

(మొదటి పేజీ తరువాయి)

అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయన బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం అని అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

- ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నిరసన
- ప్రజల ఆందోళనతో రామన్నపేటలో ఉద్రిక్తత
- బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



**తొలి అక్షరం/రామన్నపేట,అక్టోబర్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేటలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. అదానీ అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానికులు ఆందోళనకు దిగారు. సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు అడ్డుకున్నారు. పోలీసుల నిర్బంధాలను దాడుకు ప్లకార్డులు, నల్లజెండాలతో నిరసనకు దిగారు. పర్యావరణవేత్తల పేరుతో అంబుజాకు అనుకూలంగా మాట్లాడేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారిని తరిమికొట్టారు. పరిశ్రమ పేరుతో తమ బతుకులను బుగ్గి చేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. కంపెనీ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒపుకునేది లేదని తేల్చిచెబుతున్నారు. కాగా, కంపెనీని ఏర్పాటును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎట్టిపరిస్థితలో పరిశ్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిథులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నకిరేకల్‌లో అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఇక మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, రవీంద్రకుమార్ నాయక్‌లను గృహ నిర్బంధంలో ఉంచారు. రామన్నపేటలో గతంలో లాజిస్టిక్ పార్కు, డ్రైపోర్టు కోసం రైతుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో కాలుష్య కారక సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు అదాని చర్యలు ప్రారంభించారు. 65.5 ఎకరాల్లో కంపెనీ స్థాపనకు రూ.1,400 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్టాండ్ అలోన్ సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో ఏటా 6.0 ఎంఎంటీపీఏ సిమెంట్ ఉత్పత్తికి ప్రతిపాదనలు చేశారు. ఈ నెల 23న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నారు. సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తున్న ప్రజలు ప్రభుత్వం, అదానీని తప్పు బడుతూ పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. పరిశ్రమ స్థాపన నిర్ణయాన్ని ఉపసహించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిసి సమస్యల కోసం పార్లమెంట్ ముట్టడి


- 26న ముట్టడి కార్యక్రమం చేపడతామన్న కృష్ణయ్య



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** బీసీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. బీసీలకు సామాజిక న్యాయం చేయకపోతే కేంద్రంపై మిలిటెంట్ పోరాటం చేస్తామని ప్రకటించారు. జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల నాయకులతో బుధవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ అంటే అంబాని, ఆధాని కాదని, దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నంద గోపాల్, ఉదయ్, నీల వెంకటేశ్, రాఘవ, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మూసీ సుందరీకరణ కాదు..మురికిని నివారించండి

- పేదల ఇళ్లను కూల్చడం సరికాదు: ఈటెల



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23 :** మూసీ సుందరకీకరణ పేరుతో పేదలను తరిమి వేయవద్దని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పేదల ఇంటిని లాక్కోవడం సరికాదన్నారు. ముందు మూసీలో మురికి చేరకుండా చూడాలన్నారు. బుధవారం సాయంత్రం చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈటల చేసిన పోరాటం వల్లే మా ఇళ్లు ఇప్పటికీ ఉన్నాయి. అయినా, మాకు ఆందోళనగానే ఉంది. మీరే మమ్మల్ని కాపాడాలి. మూసీ సుందరీకరణ కంటే మా ఇళ్లే ముఖ్యం. సుందరీకరణ కంటే ముందు డ్రైనేజీ క్లీన్ చేయండి. సియోల్ వెళ్లిన బృందం చూపిస్తుంది కదా.. తెల్లటి నీళ్లు. ఇక్కడ కూడా అలా చేస్తే మేమే వెళ్లిపోతాం. మేం కట్టుకున్న మంచి ఇళ్లు వదిలి.. డబుల్‌బెడ్రూమ్ ఇళ్లకి ఎలా వెళ్లగలం? వీళ్లు పెట్టే టెన్షన్‌కి ఆరోగ్యాలు పాడవుతున్నాయి. రూ.కోట్లు ఇచ్చినా.. మా ప్రాణాలు పోయినా మేం ఇక్కడి నుంచి కదలం అని పలువురు నిర్వాసితులు ఈటల వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు.

## ప్రతిష్టకు భంగం కలిగించిన బండి సంజయ్

- లీగల్ నోటీసులు పంపించిన కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ కామెంట్స్ నిరాధారమైనని, తనపై తప్పుడు ఆరోపణలని వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు.తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశతంతోనే ఆయన కామెంట్స్ చేశారని నోటీసులో కేటీఆర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసత్య ప్రచారం చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పకుంటే పరువు నష్టం దావా, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అరెస్టులా

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 23 :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అదానీ- అంబుజా సిమెంట్ పరిశ్రమపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు భారాస నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. నల్గొండ జిల్లాలో భారాస నాయకులను అరెస్టు చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను, నిర్బంధాల మధ్య నిర్వహించడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజాపాలన అంటూ నిర్బంధ పాలన కొనసాగించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమంగా అరెస్టులు చేసిన భారాస నాయకులు, ప్రజా సంఘాల నేతలు, పర్యావరణవేత్తలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 27న సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్
- మండల మహాసభ సందర్భంగా ప్రారంభ సభకు విచ్చేయుచున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,అక్టోబర్ 23:** ఈనెల 27వ తారీఖున పిండిప్రోలు గ్రామంలో జరిగే సిపిఎం తిరుమలయపాలెం మండల తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్థానిక పిండిప్రోలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భవనంలో సిపిఎం పార్టీ నాయకులు బింగి రమేష్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని షేక్ బషీరుద్దీన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిపిఎం మహాసభలు గ్రామం నుంచి ఆల్ ఇండియా దాకా జరుగుతాయని, దానిలో భాగంగా ఈసారి మహాసభల షెడ్యూల్ ను సిపిఎం ఆల్ ఇండియా కమిటీ ప్రకటించిందని, సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 27వ తారీకున సిపిఎం తిరుమలపాలెం మండల మహాసభలు పిండిప్రోలు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ మహాసభకు ముందు యువజన కవాతు, ర్యాలీ ప్రారంభ సభ ఉంటుందని ఈ ప్రారంభ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవకు మండలంలోని పార్టీ సభ్యులు సానుభూతిపరులు వెయ్యి మందికి పైగా హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రారంభోత్సవ అనంతరం ప్రతినిధుల సభ ఉంటుందని, ఈ ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాల పార్టీ కార్యక్రమాలను ఎత్తుకొలను చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు తీసుకుంటారని తెలియ జేశారు. ఈ మహాసభలను పిండి పూలు గ్రామంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈ మండల మహాసభకు మండల వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలియజేశారు. మండల వ్యాప్తంగా 24 గ్రామ శాఖలు ఉన్నాయని, 24 గ్రామ శాఖలో 210 మంది సభ్యులు ఉన్నారని ఆయన తెలియజేశారు. ప్రారంభ సభకు సభ్యులు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, పద్మనాభల సుధాకర్, తుళ్లూరు నాగేశ్వరరావు, వేగినాటి వెంకట్రావు, కొలిచలం స్వామి, కోట ఉపేందర్ రెడ్డి, పప్పుల ప్రసాద్, శ్రీదేవి, వశపొంగు వీరన్న, గుగులోతు బాలు, గోపోజు రవి, కొత్తపల్లి వెంకన్న, దిండు మంగపతి, తో పాటుగా పప్పుల ఉపేందర్, దొడ్డ లింగస్వామి,దొండేటి ని రుమలరావు, దొండేటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు దివ్యాంగులకు బట్టలు నిత్యావసర వస్తువులు బ్యాగ్స్ షెటర్లు పంపిణీ

- ముఖ్య అతిధిగా తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు






**తొలి అక్షరం/దంతాలపల్లి,అక్టోబర్ 23:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని దంతాలపల్లి గ్రామంలో బాలవికాస దంతాలపల్లి ఆఫీసులో జన వికాస ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు దివ్యాంగులకు బట్టలు,నిత్యావసర వస్తువులు, బ్యాగ్స్, షెటర్లు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రాజెక్టు కోఆర్డినేటర్ తుమ్మ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మహిళా ప్రోగ్రాం రైతులు వ్యవసాయం ట్యాంకులు, బోర్ వెల్స్,వాటర్ ప్లాంట్స్,ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఈరోజు సెంటర్లలో మొత్తం పదిహేను వందల మంది వృద్ధులకు నూటయాభై దివ్యాంగులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు పిల్లలు ఉన్న వాళ్ళ ఎంతోమంది అనాథలుగా అనాథ వృద్ధులుగా బ్రతుకుతున్నారని కన్న పిల్లలు లేని వారు పరిస్థితి ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోగలం అన్నారు. ముఖ్య అతిథి తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు మాట్లాడుతూ జన వికాస చేసే కార్యక్రమాలు చాలా బాగున్నాయి అనాథ వృద్ధులను ఆదుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.బాలక్క కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసారు.చిల్లంచర్ల ఎక్స్ ఎంపీపీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయడం అనేది గొప్ప విశేషం అన్నారు. డబ్బులు ఇవ్వగలరు కానీ ఇలాంటి సేవ చేయడం అనేది చాలా అరుదన్నారు.జన వికాస చేసే కార్యక్రమాలు చాలా బాగుంటాయని అనాథ వృద్ధులు, అనాథ పిల్లలు, వికలాంగులు, జలధానాలు చాలా బాగుంటాయని అన్నారు.జనవికాస టీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికేర్ హాస్పిటల్ ఈరోజు వృద్ధులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఏ సమయంలో వచ్చిన గాని వారికి ఫ్రీగా వైద్యం చేస్తానని అన్నారు. చీకటి మహేష్, వీరబోయిన సంధ్యారాణి, సుధాకర్, వెంకటరత్నం,చాందిని,ఎల్లమ్మ, నాగలక్ష్మి, నిర్మల,సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య, మార్గం శోభారాణి, గుగ్గిళ్ళ స్వర్ణలత,గుగ్గిల స్వరూప రాణి, చిలుక మారి యాకలక్ష్మి, ఇమ్మడి నాగేష్, రాహుల్ యాభై మంది వృద్ధులకు బట్టలు, బియ్యము, నిత్యవసర వస్తువులు, లంచ్ బాక్స్, స్వెటర్లు, పంపిణీ చేయడం జరిగింది.

# నాటు సారా రవాణా చేస్తున్న వాహనాల స్వాధీనం




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో నాటు సారాను రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం మేరకు సిబ్బంది తో కలిసి పెద్దకోర్పోలు, రైల్వే గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా చెరువు ముందరి తండాకు చెందిన జరుపుల మోతిరం సన్నాఫ్ మాంగ్య అనే వ్యక్తి నాటుసారా రవాణా చేస్తూ అధికారులను గమనించి వాహనాన్ని వదిలి పారిపోగా వాహనం మరియు 30 లీటర్ల నాటసారాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత సూరిపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలను నిర్వహించగా కున్సోత్ తండాకు చెందిన కున్సోత్ తిరుమల్ సన్నాఫ్ మోత్య అనే వ్యక్తి నాటు సారాను తన ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తూ పట్టుపడగా ద్విచక్ర వాహనాన్ని మరియు 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, కానిస్టేబుల్లో రామ్మూర్తి, స్వర్ణలత, శివరాజ్, నాగరాజు, దిలీప్, హైమద్, రంజిత్ పాల్గొన్నారు.

# పోలీస్.. మీ పోలీస్..

- పోలీస్ విది విధానాల గురుంచి, నూతన పరికరాల గురుంచి విద్యార్థులు తెలుసుకోవాలి
- త్యాగం మరువలేనిది అన్న: సీఐ సర్వయ్య



**తొలి అక్షరం/కురవి అక్టోబర్ 23:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం కురవి పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ హై స్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 100మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానికఎ సిఐ సర్వయ్య స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పలు పాఠశాలలో విద్యార్థులకువివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9mm పిస్తొల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నవంబర్ నెలలో మాలల సింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 23:** నవంబర్ నెలలో మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య పిలుపునిచ్చారు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను పునర్ పరిశీలించాలని కోరుతూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నటువంటి పోరాటాలను జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఖమ్మం జిల్లాలో ఉండబడినటువంటి అన్ని మాల పల్లెలకు తెలియజేయాలని అన్నారు నవంబర్ నెలలో జరుగు మాలల సింహ గర్జన మీటింగ్ ను జయప్రదం చేయాలని ఆ మీటింగ్ కు రాష్ట్ర నాలుమూలల నుండి లక్షలాది మాల ప్రజలు కథలాలని పిలుపునిచ్చారు అనంతరం కార్యక్రమాలు చేయుటకు గాను ఈ క్రింద పేర్కొబడిన వారిని కో కన్వీనర్స్ ని ఎన్నుకోవడం జరిగింది. మోటపోతుల బాబురావు, దామల సత్యనారాయణ గుమ్మడి కనకరాజు తొగరు భాస్కర్ కామా సంపత్ కుమార్ మేక తోటి కాంతయ్య కొర్లపాటి చిరంజీవి. చింతల రవి. లతోపాటు మాల మహానాడు నాయకులు లింగాల రవికుమార్ మూడుసు జాకోబ్ జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ కామా ప్రభాకర్ కొట్టే నాగేంద్రబాబు జెట్టి నవీన్ బాబు గొట్టె ముక్కల శ్రీను కట్టుకూరి నరసింహారావు నీరుడు రాంబాబు

# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

- ఎస్,ఎఫ్, ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్

**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నెక్కొండ మండలంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ అధ్యక్షతన చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్, హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు సంవత్సరాలుగా ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,125 కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదని పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు ఉన్నత చదువులకు వెళ్లాలని విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వాటిని విడుదల చేసినందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది కానీ మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదని అన్నారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రవీణ్, సిద్దు బన్నీ, విజేందర్,రాకేష్, రవి,కావ్య స్రవంతి,దీప్తి,మనిషా,మేఘన బిందు,అనుప్రియ పాల్గొన్నారు.




# అనారోగ్యంతో వీఆర్ఏ పూజ శాంతమ్మ మృతి

- నివాళులర్పించిన తహసిల్దార్ పీవీ రామకృష్ణ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 23:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పిండిప్రోలు సీనియర్ వీఆర్ఏ పూజ శాంతమ్మ 70 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది మృతి వార్త తెలుసుకున్న తిరుమలాయపాలెం తహసిల్దార్ పివి రామకృష్ణ ఏ ఎస్ ఓ రామకృష్ణ శాంతమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మృతురాలకు కుమార్తె కుమారుడు మృతిచెందగా ముగ్గురు కుమార్తెలు కలరు ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్ కే అజీజ్. కొలిశెట్టి వీరయ్య చంద్రయ్య.కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి విలేఖరి నూతన గృహప్రవేశానికి విచ్చేసిన టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన సాక్షి విలేకరి కుడికాల సుధాకర్ నూతన గృహప్రవేశానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, భక్కి అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాదాటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు,మెట్టు నరసింహారెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి,ఎండి అన్వర్ పాషా,గుంటుపల్లి ప్రభాకర్ రావు, మూసిన శ్రీనివాస్,ఆంధ్ర ప్రభ విలేకరి రాజు పాల్గొన్నారు.

# ప్రొ.జయశంకర్ యూనివర్సిటీ బిఎస్సి విద్యార్థినిలు..

- వెంకన్న పటేల్ సేంద్రియ సాగు క్షేత్రం పరిశీలన





**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 23:** ప్రొ.జయశంకర్ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వరంగల్ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్(హానర్స్) డిగ్రీ 4 వ,సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన పెండెం వెంకన్న పటేల్ సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని బుధవారం పరిశీలించారు. దేశీయ వరి పంటను,పసుపును వారు ఆసక్తిగా పరిశీలించారు. సేంద్రియ సాగు పద్ధతులపై వెంకన్న పటేల్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు పి పి.అంజలి,బి.చరిత,బి.దీప్తి కిరణ్,ఎస్.జ్యోతి,వి. నందినీగంగోత్రి,పంజాల పూజిత మాట్లాడుతూ..తాము రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం లో భాగంగా టీంగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రోగ్రాంకు వెళ్లిన చోటల్లా అందరూ సహకరిస్తున్నట్లు చెప్పారు.

# కంటి తుడుపు చర్యగా చర్యలు చేపట్టిన పంచాయతీ సిబ్బంది

**● ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 23:** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాల సమీపంలో చికెన్ షాపులను ఏర్పాటు చేసి వాటి వ్యర్థాలను విద్యా సంస్థల్లోకి వదలడంతో తద్వారా వచ్చే దుర్గంధంతో విద్యార్థులు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆ చికెన్ దుకాణాలను తొలగించాలని కోరుతూ విద్యార్థులు,గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులకు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ వ్యర్థాల దుర్వాసనతో విష జ్వరాలు చర్మవ్యాధులు అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని విద్యార్థులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం పై ఆయా పాఠశాల,కళాశాల ప్రధానోపాధ్యాయుల కి ఫిర్యాదు చేశామన్నారు.ఆర్అండ్ బి పరిధిలోని ప్రభుత్వ స్థలంలో గ్రామ పంచాయితి అనుమతులు లేకుండానే దుకాణాలను పెట్టుకుని లక్షల రూపాయల ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. చికెన్ షాప్ లో ఉన్న వద్దనే గ్రామంలోకి వెళ్లే మిషన్ భగీరథ నీళ్లు వదిలే గేట్ వాళ్ళు ఉన్నాయని అవి కూడా కలుషితమవుతున్నాయని ఆరోపించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు పెట్టి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ సొసైటీ ఆధ్వర్యంలో 70 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి నోచుకోవట్లేదని ప్రభుత్వ స్థలంలో ఎలాంటి రుసుము చెల్లించకుండా లక్షల రూపాయలు దండుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న షాపులను ఖాళీ చేస్తే కొత్తగా నిర్మించిన కాంప్లెక్స్ లోకి గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లోకి షాపులను తరలించడం ద్వారా గ్రామ పంచాయతీకి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ పివి.రామకృష్ణ కి ఫిర్యాదు అందజేశారు.ఫిర్యాదు స్వీకరించిన తహసిల్దార్ పివి.రామకృష్ణ దుకాణదారులు కి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని పంచాయితి కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వటంతో పంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టబోతే గ్రామంలో ఉన్న పెద్దమనుషుల దగ్గరికి వెళ్లి కొందరు వారి సమస్యను విన్నవించుకున్నట్లు తెలిసింది ఏమైనా గ్రామపంచాయతీ ఆదాయానికి భారీ గండి పడుతుంది ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు చామకూరి శరత్,ఎస్ కే పాషా,ప్రశాంత్,జగదీష్,రామ్,నరేష్,తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

# 6 నెలల్లో 2 వేల సెల్‌ఫోన్లు రికవరీ చేసిన తెలంగాణ పోలీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం అయిన, పోగొట్టుకున్న 800 ఫోన్లను బుధవారం బాధితులకు అప్పగించారు. వీటిలో ఐ ఫోన్లతో పాటు పలు విలువైన మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కొందరు ఫోన్లు సంవత్సరం తర్వాత దొరకగా, ఇంకొన్ని 15 రోజుల్లోనే రికవరీ కావడం విశేషం. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నరసింహ్మా మాట్లాడుతూ.. గతంలో చైన్ స్నాచింగ్ లు, ఇళ్లల్లో దొంగతనాలు జరిగేవి కానీ ఈ మధ్య కాలంలో సెల్ ఫోన్ల దొంగతనాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తు చేశారు. కొన్నిసార్లు అనుకోకుండా, మరికొన్ని సార్లు దొంగలు మొబైల్ ఫోన్స్ చోరీ చేస్తున్నారని అలా రోజుకు చాలా ఫోన్లు చోరీలకు గురవుతున్నాయని అన్నారు. పోలీసులు నిర్విరామంగా పని చేసి, వ్యయప్రయాసలకు ఓర్చి ఫోన్లను రికవరీ చేశారని, సైబరాబాద్ లో చోరీకి గురై దేశంలో ఎక్కడెక్కడో ఉన్న ఫోన్లను తిరిగి తెప్పించామని అన్నారు.

# మంచి యువ నాయకుణ్ణి కోల్పోయాం..!!

**● రాహుల్ గౌడ్ దశదినకర్మలో కాంగ్రెస్ నేతలు ..**

తొలి అక్షరం/ నెల్లికుదురు,అక్టోబర్ 23:మంచి భవిష్యత్తు ఉన్న యువ నాయకుణ్ణి కోల్పోయామని జిల్లా కాంగ్రెస్ నేతలు విచారం వ్యక్తం చేశారు.బుధ వారం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల రాహుల్ గౌడ్ స్వర్గస్థులు కాగా దశదిన కర్మలకు హాజరై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.యువకులు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుని పుత్రశోకం మిగల్చకూడదని.పార్టీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.రాహుల్ గౌడ్ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ నాయక్ .జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి మాజీ వైస్ చైర్మన్ జెల్ల వెంకటేష్.మాజీబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి.జిల్లా నాయకులు పెరుమాండ్ల మల్లేష్,శంకర్ రాస వెంకట్ రెడ్డి,దాసరి ప్రకాష్ మాధరి ప్రశాంత్,కత్తు లఅశోక్, చీకటి జగదీష్ గౌడ్,భాస్కర్ నాయక్.శ్రీను సమరం సాయన్న,భీమన్న తదితరులు పాల్గొని చిత్ర పటానికిదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# స్వామి వారికి రూ. 50 వేల వస్తువులను బహుకరించిన మేరుగు భరత్-శ్రీవాణి దంపతులు

**● మాస్టర్ డిగ్రీ పట్టా పొంది స్వామి ఆశీర్వాదం తీసుకున్న దంపతులు**





**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 23:** నర్సింహులపేట శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేరుగు భరత్-శ్రీవాణి దంపతులు బుధవారం రూ. 50 వేల విలువైన వస్తువులను అందజేశారు. ఇటీవల మాస్టర్ డిగ్రీ పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన మేరుగు భరత్-శ్రీవాణి దంపతులు పాదాలు, పీఠం, 108 వెండి పుష్పాలు రూ. 50 వేల విలువ గల వస్తువులను అర్చకులచే సంప్రోక్షణ చేసి బహుకరించారు. ఆలయ అభివృద్ధికి దంపతులిద్దరూ ఆదర్శంగా నిలిచారు. అనంతరం అర్చకులు వేదమంత్రచాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్, మాజీ జడ్పీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మేరుగు సత్యనారాయణ గౌడ్ - విమల దంపతులు, బైరి రమేష్, అర్చకులు శ్రీ నందనచార్యులు, రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ కాలువను కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ ప్రజలకు రక్షణ కల్పించాలి

**● ప్రజాసంఘాల నాయకుల డిమాండ్**





**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 23:** పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ఎస్సారె-స్పీ కెనాల్ కాలువను కబ్జా చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ అవినీతిపై ఫిర్యాదు చేసిన ప్రజలకు ప్రభుత్వము తక్షణమే రక్షణ కల్పించాలని ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ రోజున పర్వతగిరి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ కాలువను ఆక్రమించి ప్లాట్లు చేసుకొని అమ్మిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటూ అవినీతిపై పోరాటం చేస్తున్న ప్రజలకు జిల్లా ప్రభుత్వం యంత్రాంగం రక్షణ కల్పిస్తూ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నిజా నిజాలు ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు ఈరోజు విచారణ నిమిత్తమై కై వచ్చిన డివిజన్ పంచాయతీ అధికారి తన నివేదికను జిల్లా కలెక్టర్ గారికి త్వరగా అందజేయాలని వారి విజ్ఞప్తి చేశారు ఇట్టి విషయంపై ప్రజలకు న్యాయం జరిగేంత వరకు ప్రజలు సమరశీల పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు ఇట్టి విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**● జిల్లా సైబర్ సెల్ డిఎస్పి ఫణిందర్ శర్మ**

**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 23 :** అంతర్జాల వినియోగం తప్పనిసరి అయిన పరిస్థితులలో బాలలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెల్ డిఎస్పి ఫణిందర్ శర్మ హెచ్చరించారు.స్కోప్ ఆర్డి ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్థానిక డిపో రోడ్ లో గల సాహితీ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్, అంతర్జాలం, ఇంటర్నెట్ తదితరాలు నిత్యవసరాలుగా మారిన ఈ ఆధునిక డిజిటల్ ప్రపంచంలో మిమ్మల్ని మీరు ఆన్లైన్ మోసాల నుండి కాపాడుకోవాలి అంటే పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మనకంటే ముందుగానే అందుపుచ్చుకొని సైబర్ నేరగాళ్లు అమాయకులు, మహిళలు, బాలబాలికలపై దాడిచేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు లేనిపోని ఆశలను చూపించి మన యొక్క వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, మన డేటాను తస్కరించి తర్వాత మనల్ని బ్లాక్మెయిల్ చేస్తున్నారని, అటువంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే అనవసరమైన లింకులను, ఏపీకే ఫైల్లను క్లిక్ చేయవద్దని అన్నారు.అవసరమైనప్పుడు మాత్రమే అంతర్జాలాన్ని వినియోగించడం, ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే మన వివరాలను చెప్పకుండా వారి గురించి ఆరా తీయడం, అనుమానాస్పదంగా అనిపిస్తే కాల్ కట్ చేయడం పదేపదే విసిగిస్తే వెంటనే ఆన్లైన్ మోసాలకు కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన 1930 నెంబర్ కు డయల్ చేసి సహాయం పొందాలని తెలిపారు. బాలబాలికలు ఆన్లైన్ గేమ్లు, సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ లను వినియోగించడం తగ్గించి పుస్తకం చేతబట్టి బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని హితవు పలికారు. సాహితీ కళాశాల ప్రధానాచార్యులు నిమ్మకాయల తిరుపతయ్య మాట్లాడుతూ... తమ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు మానవతా విలువలు, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, సామాజిక సేవ తదితర వాటిని గురుతల బాధ్యతగా నేర్పిస్తున్నామని, తమ కళాశాల విద్యార్థులందరూ మంచి ఉన్నత స్థానాల్లో ఉండేలా తీర్చిదిద్దుతున్నామని, ఈ కార్యక్రమం తమ కళాశాలలో ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ కుమార్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు, షీ టీం బాధ్యులు యశోద, స్కోప్ ఆర్డి కో-ఆర్డినేటర్ కె సుజాత, యూత్ అంబాసిడర్ ఐశ్వర్య, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ తిరుపతయ్య, యాజమాన్యం కె. నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వెంకన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూర్‌లో నూతన కోర్టులు ఏర్పాటు చేయాలి: బార్ అసోసియేషన్..





**తొలి అక్షరం/తొర్రూర్, అక్టోబర్ 23:** చిరకాల డిమాండ్ గా ఉన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు సబ్ జడ్జి కోర్టులను తొర్రూర్‌లి లో ఏర్పాటు చేయాలని కోరుతూ తొర్రూర్ బార్ అసోసియేషన్ ప్రథినిధులు తెలంగాణా హైకోర్టులో పోర్ట్ ఫోలియో జడ్జి జస్టీస్ సురేపల్లి నందా" కలిసి రిప్రెసెంటేషన్ అందజేసారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురంసీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, పొదకంటి యాకాంబరం, వల్లపు అయిలోని, శ్రీనివాస్, ప్రదీప్, సంఘున్నాయుడు, మాదగాని నాగరాజు తదితరులు పాల్గొని నూతన కోర్టుల ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేసారు, అందుకు పోర్ట్ ఫోలియో జడ్జి సానుకూలంగా స్పందించారు.

# రైతులకు విద్యుత్ ప్రమాదాల పై అవగాహన

**- డిఈఈ మధుసూదన్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 23:** మండలంలోని గోపతండ లో బుధవారం పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ డిఈఈ మధుసూదన్ హాజరై మాట్లాడారు. గృహ మరియు వ్యవసాయ విద్యుత్ సర్వీస్ వైర్లకు ప్రమాదకరమైన జాయింట్స్ లేకుండా మరియు వ్యవసాయ పంపుసెట్ల వద్ద స్టాటరు డబ్బాలు ఇనుము కాకుండా ఫైబర్ బాక్సులను వాడాలని మరియు మోటారుకు కరెంటు షాక్ రాకుండా ఎర్తింగ్ చేసుకోగలరని విద్యుత్ వైర్లపై అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని విద్యుత్ భద్రత ప్రమాదాల గురించి వివరించారు. నర్సింహులపేట ఏఈ పాండు, లైన్ ఇన్స్పెక్టర్ మల్సూర్, లైన్మెన్ లింగయ్య, అసిస్టెంట్ లైన్మెన్ అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట

**- ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట వేస్తుందని ఊకల్లు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింహుల రమేష్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్లు గ్రామం లోని ఎల్లమ్మ చెరువులో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను నీటిలో వదిలారు. ఈ కార్యక్రమంలో పసుల .శ్రీను, నర్సయ్య,నర్సింహుల.లచ్చు,కత్తి.వెంకన్నతదితరులు పాల్గొన్నారు

# కురవి దేవాలయ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందజేస్తాం..

**- కిసాన్ పరివార్ సిఈఓ వివేక్**



**తొలి అక్షరం/కొరివి, అక్టోబర్ 23:** అత్యంత మహిమాన్వితమైన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది.., స్వామివారి, అమ్మవారి కృప మా..పైన, ఈ..ప్రాంతప్రజలపైన ఎళ్ళవేళలా ఉండాలి.ప్రజలకు కష్టం వస్తే, అవసరం ఏర్పడితే ఖచ్చితంగా కిసాన్ పరివార్ అండగా నిలుస్తుంది, శక్తి మేరకు ఆదుకుంటుంది.

# ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలో శ్రీపాల్ రెడ్డినీ గెలిపించాలి

**● పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబరు 23:** వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పిఆర్టీయూ సంఘ అభ్యర్థి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకొచ్చిన సంఘం పిఆర్టీయూ అని అన్నారు.మరిపెడ మండలంలోని అన్ని సీతారాంపురం, మరిపెడ, గుండెపుడి, తానంచర్ల, వీరారం, ఎల్లంపేట, చిల్లంచర్ల, రామాపురం ఉన్నత పాఠశాలల్లో పిఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో యం.యల్.సి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు గుగులోత్ అర్జున్ నాయక్,రాంమోహన్, లింగయ్య,సునీల్,యాకయ్య,సరోజ,గుర్రం. వెంకన్న,ప్రసాద్,గుగులోత్ వెంకన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్.. మీ పోలీస్..

**● పోలీస్ విధి విధానాల గురుంచి, నూతన పరికరాల గురుంచి విద్యార్థులు తెలుసుకోవాలి: ఎస్సై మాలత్ సురేష్**






**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 23:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం నరసింహులపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ హై స్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 200 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానికఎస్ఐ మాలోత్ సురేష్ స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పలు పాఠశాలలో విద్యార్థులకువివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9mm పిస్తొల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఎస్సై మాట్లాడుతూ.పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ , పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల స్థలదాత దొడ్డా.మోహన్ రావుని కలిసిన పెద్ది దంపతులు

**● సన్మానించి కళాశాల చిత్రపట బహుకరణ**

**తొలి అక్షరం/నర్సంపేట,అక్టోబర్ 23:** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు నాటి ప్రభుత్వ పెద్దలు నర్సంపేటలో విద్యా,వైద్యాన్ని అభివృద్ధి చేయాలన ఆలోచన మేరకు గొప్ప మనసుతో మానవతా హృదయం తో తన పుట్టిన స్థలం నర్సంపేట చుట్టు పక్కల పల్లె ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య,వైద్య సదుపాయం అందించడానికి నిర్మించిన మెడికల్ కళాశాల మరియు జిల్లా హాస్పటల్ స్థలాన్ని దాతగా అందిం చిన దొడ్డ మోహన్ రావుని తనస్వగృహం లో నర్సంపేట మాజీ శాసన సభ్యులుపెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు దొడ్డ మోహన్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది అనంతరం మెడికల్ కళాశాల చిత్రపటాన్ని బహూకరించారు నర్సంపేట లాంటి మారుమూల ప్రాంతంలో కూడా మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం స్థానిక పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం లభించడం కోసం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆలోచనలు గౌరవించి తన దాతృత్వాన్ని చాటుకొని ఒక జాతీయ స్థాయి కళాశాల మరియు జిల్లా హాస్పటల్ నిర్మాణానికి సహకరించిన దొడ్డమోహన్ రావు సేవలు ఎప్పుడు చిరస్మరణీయంగా చరిత్రలో నిలిచి ఉంటాయని కొనియాడారు.



# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మా కర్తవ్యం

**● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి వెంకన్న**



**తొలిఅక్షరం/పెద్దవంగర అక్టోబర్ 23:** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వడ్డె కొత్తపల్లి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం వివిధ రకాల అనారోగ్య సమస్యలతో హాస్పటల్లో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి వచ్చిన వారి కుటుంబాలను బాగోగులు అడుగుతు బాధితులకు తన వంతు సహాయం చేయాలనీ ఉద్దేశం తో పండ్లు తీసుకుని వారికీ ఇవ్వడం జరిగింది ఇటీవల కాలములో రోడ్డు ప్రమాదం లొ గాయపడ్డ కేశబోయిన రామరాజు మాజీ వార్డు సభ్యులు జాటోత్ హర్యా నాయక్, పల్లె సమ్మక్క, గొట్టిముక్కుల యాదగిరి, ఇంటికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకన్న తెలంగాణ రాష్ట్ర గోప గౌడ సంఘ సభ్యులు, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న .ముత్తినేని వెంకన్న భాష బోయిన యాకన్న, గ్రామ పార్టీ కార్యదర్శి శివరాత్రి సంపత్ కుమార్,వద్దిరామ్మూర్తి, గ్రామ యూత్ అధ్యక్షులు దంతాలపల్లి ప్రశాంత్.మాలోత్ మోహన్, దంతాలపల్లి హనుమంతు. కొమ్మనబోయిన వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధి విధానాల, పోలీస్ స్టేషన్ పనితిరు, ఆయుధాలు, బాంబు స్క్వాడ్ పరికరాలపై ఓపెన్ హౌస్

**● మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్**



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 23:** మహబూబాబాద్ టౌన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 300 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో అర్మడ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు సిబ్బంది స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9mm పిస్తొల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.

# నెక్కొండలో గ్రామీణ అభివృద్ధి మానిటరింగ్ ఎవల్యూషన్ టీమ్ పర్యటన



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కేంద్ర గ్రామీణభివృద్ధి మానిటరింగ్, ఇవ్వాల్యూషన్ టీమ్ నెక్కొండ మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు గొల్లపల్లి మరియు నెక్కొండ గ్రామాలలో ఉపాధిహామి పనుల పనితీరు మరియు మహిళా సంఘాల పనితీరు పర్యవేక్షణ చేయటం జరిగింది.అందులో భాగంగా రెండు గ్రానపంచాయితీలలో మహిళలతో సమావేశం అయి వారు సంఘాల నుండి అప్పులు పొంది ఏ విధంగా అభివృద్ధి చెందినారు అనేది వారిని అడిగి తెలుసుకొన్నారు. సమావేశం అనంతరం వారి షాప్ లను సందర్శించినారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులు ఏ విధంగా అమలు అవుతున్నవి అనేది అడిగి తెసలుకోవటం జరిగింది. ఉపాధి హామీ ద్వారా జరిగిన పనులను తిరిగి చూసినారు. పెన్షన్ పొందేవారితో కూడా మాట్లాడినారు.ఇట్టి రిపోర్ట్ ను కమిటీ వారు కేంద్రానికి ఇవ్వనున్నారు. ఇట్టి కార్యక్రమం లో ఎన్ ఎల్ ఎం టీమ్ సభ్యులు జయప్రకాష్ , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ డి పి ఎం,భవాని , డి పి ఎం పరమాత్మ , ఎంపీ ఓ సునీల్ కుమార్ , ఏపీవో , మండల సమాఖ్య ప్రెసిడెంట్ లావణ్య , ఏ పి ఎం, సి సి ఎస్,టీ ఏ స్ పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది, వి,వో లీడర్లు, సభ్యులు వి,వో, ఏ లు పెన్షన్ పొందుతున్నవారు పాల్గొన్నారు.



# పంట నమోదు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల






**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 23:** పంట నమోదు తనిఖీలు భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి, మహబూబాద్ యం. విజయనిర్మల బుధవారం వంతడుపుల గ్రామం లో పంట నమోదు తనిఖీ చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా రైతులకు వరి పత్తి మరియు మెరుగు పంటల్లో తీసుకోవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ . రైతులు అంజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మురళీ నాయక్

**- మానుకోట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి..**



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 23:** రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని మంగళవారం లిమహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ లి హైద్రాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ది పై పలు అంశాల ను చర్చించారు. ఎమ్మెల్యే వేంట మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి లు ఉన్నారు.

# మోటార్ల సైకిళ్లు ఢీ ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 23:** రెండు మోటార్ సైకిల్లు అతివేగంగా ఎదురెదురుగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి మండల పరిధిలోని బీరోలు పాఠశాల సమీపంలో బీరోలు గ్రామానికి చెందిన పడిశాల వెంకటేష్ బోళ్ల గణేష్ ఇద్దరూ యువకులు తమ మోటార్ సైకిల్ పై ఎదురు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్రగాయాలు కావటంతో క్షతగాత్రులను 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# RDF కల్లెడ , లయోలా హైస్కూ సందర్శించిన జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్





**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 23:** మండలంలోని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు RDF కల్లెడ మరియు లయోలా హైస్కూల్ లను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు సందర్శించి ప్రథమ- సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి సమయపాలన, పరీక్షల నియమాలను పాటించాలని కోరారు.. వీరితోపాటు సిఆర్పి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.